క్లుప్తంగా

చదువుపై దృష్టి సారించాలి

ఖమ్మంలీగల్: విద్యార్థులు కేవలం చదువుపైనే దృష్టి సారించాలని, చెడు వ్యసనాలు, దురల వాట్లకు దూరంగా ఉంటే మంచి భవిష్యత్ సొంతమవుతుందని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ ఎం.వలరాజు తెలిపారు. న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యాన గురువారం కవిరాజ్ నగర్‌లోని వెనకబడిన తరగతుల సంక్షేమ హాస్టల్లో న్యాయ చైతన్య సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో వలరాజు మాట్లాడగా హాస్టల్ వార్డెన్ ఎస్.వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తల్లిదండ్రులను కోల్పోయిన చిన్నారులకు చేయూత


ఆర్థికసాయం అందజేస్తున్న సభ్యులు

ఖమ్మం మామిళ్లగూడెం: తల్లిదండ్రులు కోల్పోయిన చిన్నారులకు జాంబవవారసులం గ్రూపు సభ్యులు చేయూత అందించారు. బోనకల్లు మండలంలోని గోవిందాపురం గ్రామానికి చెందిన నల్లమల కృష్ణంరాజు స్వర్ణకుమారి దంపతులు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందగా వారి ఇద్దరు కుమారులకు గ్రూపు ఆధ్వర్యంలో గురువారం రూ. లక్ష ఆర్థిక సాయం అందజేశారు. ఈ మేరకు గ్రూపు ఆధ్వర్యంలో సేకరించిన నగదును ఖమ్మంలో డాక్టర్ ఇనంపల్లి వెంకటేశ్వర్లు అందజేశారు. సభ్యులు పేరెల్లి శ్రీను, మరికంటి కన్నారావు, కోటేశ్వరరావు, అంబేడ్కర్, నాగేశ్వరరావు, సుదర్శన్, వెంకట్, నరేష్ పాల్గొన్నారు.

ట్రిపుల్ ఐటీలో సీటు


విద్యార్థి రాకేష్‌ను అభినందిస్తున్న దృశ్యం

నేలకొండపల్లి: మండలంలోని ఆరెగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి గొరెంట్ల రాకేష్‌కు బాసర ట్రిపుల్ ఐటీలో సీటు లభించింది. పదో తరగతిలో 9.8 జీపీఏతో మండల స్థాయిలో ప్రథమ ర్యాంక్ సాధించి సీటు లభించగా గురువారం పాఠశాలలో అభినందించారు. ఇన్‌చార్జ్ ఎంఈఓ చలపతిరావు, మాజీ సర్పంచ్ దొనకొండ రామకృష్ణ, గొలుసు ఆంజనేయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గొల్లపాడు విద్యార్థినికి..


శైని

ఖమ్మంరూరల్: మండలంలోని గొల్లపాడు పోలేపల్లి ఉన్నత పాఠశాలలో పదోతరగతి చదివిన గొల్లపాడుకు చెందిన విద్యార్థిని ఎల్.శైని బాసర ట్రిపుల్ ఐటీలో సీటు సాధించింది. శైనికి 9.0 జీపీఏ సాధించింది. ఈ మేరకు శైనిని పలువురు ఉపాధ్యాయులు, గ్రామస్తులు అభినందించారు.

ప్రైవేట్‌కు దీటుగా బోధన

నేలకొండపల్లి: ప్రైవేట్‌కు దీటుగా అంగన్‌వాడీల్లో బోధన అందిస్తున్నామని ఐసీడీఎస్ ఏసీడీపీవో ఎస్.కనకదుర్గ అన్నారు. మండలంలోని మంగాపురంతండా అంగన్‌వాడీ కేంద్రంలో బరువుల మేళా నిర్వహించారు. సూపర్‌వైజర్ పార్వతీ, పంచాయతీ కార్యదర్శి గోపిక, పద్మాబాయి, కోటమ్మ, అరుణ పాల్గొన్నారు.

బియ్యం వితరణ

ఖమ్మంఅర్బన్: ఖమ్మంలోని బొమ్మ పాఠశాలలో పనిచేస్తున్న కార్మికురాలు ఉష భర్త ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. ఈమేరకు నిరుపేద కుటుంబమైన ఉషకు కార్యాలయ సిబ్బంది తమ వంతు చేయూతగా గురువారం బియ్యం అందజేశారు.

పాఠశాలకు బీరువా...

ఖమ్మంరూరల్: మండలంలోని ఎంవెంకటాయపాలెం ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు గుండా రవీందర్‌రెడ్డి తన తండ్రి భద్రారెడ్డి జ్ఞాపకార్థం పాఠశాలకు గురువారం బీరువాను వితరణగా అందజేశారు. హెచ్‌ఎం ప్రసాద్, శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.

ఘర్షణపై కేసు నమోదు

ఖమ్మంరూరల్: ఘర్షణలో ఇరువర్గాలపై స్థానిక పోలీస్ స్టేషన్‌లో గురువారం కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం .. మండలంలోని చింతపల్లి గ్రామానికి చెందిన యాదగిరి తన గేదెలను తోలుకొని పొలానికి వెళ్తుండగా, అదే గ్రామానికి చెందిన చిన్న ఏసు, ఉపేందర్, నాగరాజు యాదగిరిపై కర్రలతో దాడి చేయడంతో అతనికి తీవ్ర గాయాలయ్యాయి. బాధితుడి ఫిర్యాదు మేరకు ముగ్గురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై రామారావు తెలిపారు.

రోశయ్య విగ్రహాన్ని ప్రతిష్టించాలి

ఖమ్మంగాంధీచౌక్: ఉమ్మడి ఏపీ మాజీ ముఖ్యమంత్రి దివంగత కొణిజేటి రోశయ్య విగ్రహాన్ని ఖమ్మం నగరంలో ప్రతిష్టించాలని ఖమ్మం చాంబర్ ఆఫ్ కామర్స్ గౌరవ అధ్యక్షులు, శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరీ దేవాలయం చైర్మన్ మేళ్లచెరువు వెంకటేశ్వరరావు ప్రభుత్వాన్ని కోరారు. గురువారం ఆయన మాట్లాడుతూ.. విగ్రహ ప్రతిష్టకు నగరంలో స్థలాన్ని కేటాయించాలని విజ్ఞప్తి చేశారు.

33 అడుగుల నుంచి మూడుకు!


పెదతండాలో మూడు అడుగులకు కుచించుకుపోయిన 33 అడుగుల కాల్వ

నామరూపాల్లేకుండా పోయిన సాగర్ కాల్వ

- యథేచ్ఛగా కాల్వ భూముల ఆక్రమణ
- అడిగే వారు లేక.. ఎవరూ అడ్డుకోక ఇష్టారాజ్యం
- అయినా దృష్టి సారించని ఇరిగేషన్ అధికారులు

ఖమ్మంరూరల్: ప్రభుత్వ భూములు ఆక్రమణ చేసిన వారిని ఎట్టి పరిస్థితుల్లో వదిలి పెట్టేదిలేదని ప్రభుత్వం హెచ్చరించినా రూరల్ మండలంలో మాత్రం సాగర్ కాల్వకు సంబంధించిన భూముల ఆక్రమణ యథేచ్ఛగా కొనసాగుతోంది. ఖమ్మం నగరానికి కూతవేటు దూరంలో ఉన్న రూరల్ మండలంలో కొద్ది కాలంలో కొంతమంది అక్రమార్కులు ప్రభుత్వ భూములను కాజేశారు. అయితే అప్పటి ప్రభుత్వం వీరిపై ఎందుకో ఉదాసీనంగా వ్యవహరించడంతో వారి అక్రమాలకు అంతులేకుండా పోయింది. ఆక్రమణదారులు రోజు రోజు పేట్రేగిపోతున్నారు. మండలంలో ఎన్ఎస్‌పీ కాల్వ భూములను ఆక్రమించడం, మున్నేటి పక్కన ఉన్న ప్రభుత్వ భూమిని ఆక్రమించుకోవడం, బఫర్‌జోన్‌లో ప్లాట్లు చేయడం లాంటి విషయంలో ఆక్రమణదారులు బరి తెగించి మరీ ఆక్రమణలకు పాల్పడుతున్నారు. ఇక పెదతండా, ఏదులాపురం, ముత్తగూడెం ఏరియాల్లో కొందరు రియల్టర్లు పంట పొలాలకు వెళ్లే సాగర్ కాల్వను సైతం ఆక్రమించుకొని కాల్వ నామ రూపాల్లేకుండా చేశారు. 33 అడుగులు ఉండాల్సిన పంట కాల్వ ఇప్పుడు కేవలం మూడు అడుగులకు కుదించారు. పంట కాలువలు ఆక్రమణలతో చాలా వరకు కుచించుకుపోయాయి.

నిబంధనలు ఇలా...

ఎక్కడైనా కాల్వలు, వాగుల పక్కన భవన నిర్మాణాలు చేపట్టాలంటే ఇరిగేషన్ అధికారుల నుండి ఎన్‌ఓసీ తీసుకోవాలి. ఎన్‌ఓసీ ఇచ్చిన తర్వాతనే నిర్మాణాలు చేపట్టాల్సి ఉంటుంది. ఈ నిబంధనలను సదరు భవన నిర్మాణదారులు ఎక్కడా పాటించకుండా తమ ఇష్టానుసారం కాల్వలు ఆక్రమించి వాటిపై నిర్మాణాలు చేపడుతున్నారు.

ఆక్రమణలు ఉంటే తొలగిస్తాం..

నిబంధనల ప్రకారం సాగర్ కాల్వల వెంబడి భవన నిర్మాణాలు చేపట్టాలంటే ఎన్‌ఓసీ తీసుకోవాలి. నిబంధనలకు విరుద్ధంగా సాగర్ కాల్వలు ఎక్కడెక్కడైతే ఆక్రమణకు గురయ్యాయో వాటన్నింటిని సర్వే చేసి ఆక్రమణకు గురైనట్లు తేలితే వాటిని తొలగిస్తాం.

– వెంకటేశ్వర్లు ఇరిగేషన్ ఈఈ

ఆక్రమణ జరుగుతోందిలా..



ఏదులాపురంలోని ఆటోనగర్‌లో ఓ వెంచర్ నిర్వాహకుడు 33 అడుగుల కాల్వను మొత్తం ఆక్రమించి కాలవ్పై రెండు సిమెంట్ పైపులు వేసి తన వెంచర్‌కు దారి ఏర్పర్చుకున్నాడంటే ప్రభుత్వ భూమి ఏవిధంగా ఆక్రమణకు గురైందో ఇట్టే అర్థమైపోతుంది. అదే విధంగా గుర్రాలపాడు రెవెన్యూ పరిధిలో కొందరుసాగర్ కాల్వను ఆక్రమించుకొని అక్కడ బహుళ అంతస్తుల భవన నిర్మాణం చేస్తున్నారు. దీంతో పొలాలకు సరిగా సాగునీరు అందక రైతులు ఇబ్బందులు పడుతున్నారు. పెదతండా, ఏదులాపురం, గొల్లగూడెం, ముత్తగూడెం, వరంగల్‌క్రాస్‌రోడ్ ప్రాంతాల్లో ఈ కాల్వల ఆక్రమణ ఎక్కువగా ఉంది. ఎన్ఎస్‌పీకి చెందిన పిల్ల కాల్వల నుంచి పొలాలకు సాగునీటిని మళ్లించేందుకు 30 ఏళ్ల క్రితం అప్పటి ప్రభుత్వం ఏదులాపురం చెరువు నుంచి పెదతండా, గుర్రాలపాడు పరిధిలోని పొలాలకు నీటిని తరలించేందుకు 33 అడుగుల మేరా కాల్వ నిర్మించగా ఆ కాల్వ ఇప్పుడు నామరూపాల్లేకుండా పోయింది. ఎప్పుడైతే రియల్ వ్యాపారం మొదలైందో అప్పటి నుంచి రియల్టర్ల కన్ను పంట కాల్వలపై పడింది. దీంతో క్రమక్రమంగా కాల్వలను ఆక్రమిస్తూ దర్జాగా కాల్వ ఆక్రమణ భూమిలో ప్లాట్లు చేయడం, భవన నిర్మాణాలు చేపట్టడం యథేచ్ఛగా కొనసాగుతోంది.

అదనంగా రూ.లక్ష సాధించేందుకు కృషి


బహుమతిని అందజేస్తున్న డీఎం శ్రీనివాస్

ఖమ్మంమయూరిసెంటర్: ఖమ్మం బస్ డిపో ద్వారా రోజువారీగా ఆర్టీసీకి వస్తున్న ఆదాయంకు అదనంగా మరో రూ.లక్ష సాధించేందుకు కృషి చేస్తున్నామని, అందుకు అనుగుణంగా డ్రైవర్లను, కండక్టర్లను ప్రోత్సహిస్తున్నామని డిపో మేనేజర్ శ్రీనివాస్ అన్నారు. ×లక్షే లక్ష్యం÷ కార్యక్రమంలో భాగంగా గురువారం ఖమ్మం డిపోలో ఆర్టీసీ కుటుంబ సభ్యుల పిల్లలకు వ్యాసరచన పోటీలు, ఇతర సాంస్కృతి పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో గెలుపొందిన చిన్నారులను సన్మానించి, బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ రామయ్య, సూపరింటెండెంట్ జయరాజు తదితరులు పాల్గొన్నారు.

ఖాతాదారులకు మెరుగైన సేవలు

ఖమ్మంగాంధీచౌక్: నగరంలోని సిటిజన్ కో ఆపరేటివ్ సొసైటీ ఖాతాదారులకు మెరుగైన సేవలందిస్తుందని మాజీ ఎమ్మెల్యే పువ్వాడ నాగేశ్వరరావు తెలిపారు. గురువారం ఖమ్మంలోని సంస్థ కార్యాలయంలో నిర్వహించిన ఖాతాదారుల సమావేశంలో నాగేశ్వరరావు మాట్లాడుతూ.. 27 ఏళ్లుగా సంస్థ వివిధ ప్రాంతాల్లో 42 శాఖలతో విజయవంతంగా సాగుతోందని తెలిపారు. సొసైటీ మేనేజింగ్ డైరెక్టర్ సుబ్బయ్య, రీజనల్ మేనేజర్ సాయిబాబు, మేనేజర్ సైదేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

అరక దున్నుతూ అస్వస్థత

నేలకొండపల్లి: అరక దున్నుతున్న ఓ రైతు అస్వస్థతకు గురై పడిపోయాడు. మండలంలోని కోనాయిగూడెంకు చెందిన రైతు మేకల అర్జున్ గురువారం నేలకొండపల్లికి చెందిన ఓ రైతు పత్తి పొలంలో పాటు చేసేందుకు వెళ్లాడు. పొలంలో పాటు చేస్తుండగానే ఒక్కసారిగా అస్వస్థతకు గురై అరకపై పడటంతో మేడి కర్ర కన్నుకు తాకి తీవ్ర గాయమైంది. దీంతో సహచర రైతులు ఆయనను నేలకొండపల్లి ఆస్పత్రికి, అక్కడి నుంచి ఖమ్మం తరలించారు.

సమస్యలు పరిష్కరించాలని

ఖమ్మంగాంధీచౌక్: నగరంలోని త్రీటౌన్ శ్రీనివాసనగర్ (17వ డివిజన్) టీచర్స్ కాలనీలో ఉన్న రహదార్లు, డ్రెయినేజీలు అధ్వానంగా ఉన్నాయని, ఈ సమస్యలను పరిష్కరించాలని గురువారం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు క్యాంప్ కార్యాలయంలో నాయకులు తుమ్మల యుగంధర్‌కు, మున్సిపల్ కార్యాలయంలో మేయర్ నీరజకు స్థానికులు వినతిపత్రాలు అందించారు. డివిజన్ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ ధనాల రమణ, వనవాసం రవీందర్ రెడ్డి, ఎలియాస్ రెడ్డి, దిరిశాల శ్రీను, సయ్యద్ గౌస్ పాల్గొన్నారు.

నిర్మాణాలపై చర్య తీసుకోవాలి

ఖమ్మం మామిళ్లగూడెం: నగరంలో అనుమతులు లేని నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర స్టీరింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ కేవీ.కృష్ణారావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు నగరపాలక కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు. ఎల్‌హెచ్‌పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బానోతు భద్రూనాయక్, రిటైర్డ్ సీఐ నాగయ్య, నాగేశ్వరరావు, శ్రీనివాసరెడ్డి, అఖిల్, చేవూరి పద్మ, నైనీషా, నవజ్యోతి పాల్గొన్నారు.

వినతి..

ఖమ్మంమయూరిసెంటర్: రిటైర్మెంట్ అయిన అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్స్‌కు అందించే సాయం పెంచాలని కోరుతూ సీఐటీయూ నాయకులు గురువారం కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్‌కు వినతిపత్రం అందజేశారు. సీఐటీయు జిల్లా కార్యదర్శి కళ్యాణం వెంకటేశ్వరరావు, నాయకులు పి.రమ్య, చంద్రశేఖర్, నాగమణి, మధురవాణి తదితరులు ఉన్నారు.

సమగ్ర చట్టం చేయాలని తహసీల్దార్‌కు..

నేలకొండపల్లి: వ్యవసాయ కార్మికులకు సమగ్ర చట్టం చేయాలని ఏపీకేఎంఎస్ జిల్లా అధ్యక్షుడు రేపాకుల శివలింగం డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో తహసీల్దార్‌కు వినతిపత్రం అందించారు. వ్యవసాయ కార్మికులకు ఎన్నికలలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. పగిడికత్తుల రామదాసు, చిర్రా భిక్షం, వెంకటేశ్వర్లు, దామళ్ల రామదాసు పాల్గొన్నారు.

వంగవీటికి నివాళి

ఖమ్మం మామిళ్లగూడెం: వంగవీటి మోహన రంగా జయంతి సందర్భంగా గురువారం జిల్లా మున్నూరు కాపు యువత ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. యువత అధ్యక్షుడు డాక్టర్ పారాఉదయ్, కార్పొరేటర్ రాపర్తి శరత్ తదితరులు పాల్గొన్నారు.

కొమరయ్య మార్గం అనుసరణీయం

తెలంగాణ సాయుధ పోరాట అమరుడు దొడ్డి కొమరయ్య మార్గం అనుసరణీయమని, ఆయన స్ఫూర్తితో ఉద్యమాలు చేపట్టాలని పలువురు నాయకులు అన్నారు. కొమరయ్య వర్ధంతి సందర్భంగా గురువారం ఆయన విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

– సాక్షి నెట్‌వర్క్


ఖమ్మంమయూరిసెంటర్: నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు


కామేపల్లిలో..


ఖమ్మం మామిళ్లగూడెం: చెరువుబజార్‌లో..

నేడు వరి వెదజల్లే సాగుపై శిక్షణ

రఘునాథపాలెం: మండల కేంద్రంలోని రైతువేదికలో శుక్రవారం వరి నేరుగా వెదజల్లి సాగుచేసే పద్ధతిపై శిక్షణా కార్యక్రమం ఏర్పాటు చేసినట్టు మండల వ్యవసాయ అధికారి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. రైతులు అధిక సంఖ్యలో పాల్గొని అవగాహన చేసుకుని సాగులో ముందుకు సాగాలని పేర్కొన్నారు.

ఇన్‌చార్జ్ ఎంఈఓగా చలపతిరావు

నేలకొండపల్లి: మండల ఇన్‌చార్జ్ విద్యాశాఖాధికారిగా చలపతిరావు గురువారం బాధ్యతలు స్వీకరించారు. మండలంలోని ఆరెగూడెం ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, తొలిమెట్టు నోడల్ ఆఫీసర్‌గా ఉన్న ఆయనను ఇన్‌చార్జ్‌గా చలపతిరావు ఇన్‌చార్జ్ ఎంఈఓగా నియమించారు. ప్రస్తుతం ఇన్‌చార్జ్ ఎంఈఓగా కొనసాగుతున్న బి.రాములును సత్తుపల్లికి కేటాయించారు.

రూరల్ అదనపు ఎస్సైగా రవూఫ్..


రవూఫ్

ఖమ్మంరూరల్: రూరల్ అదనపు ఎస్సైగా ఎంఏ రవూఫ్ గురువారం రూరల్ పోలీస్‌స్టేషన్‌లో బాధ్యతలు చేపట్టారు. సీపీ ఆదేశాల మేరకు రవూఫ్ బదిలీపై ఇక్కడకు వచ్చారు. ఈ సందర్భంగా సీఐ రాజిరెడ్డి, పోలీస్ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

సాయి మందిరంలో పూజలు


అభిషేకం చేస్తున్న భక్తులు

ఖమ్మంఅర్బన్: నగరంలోని 14వ డివిజన్ మధురానగర్‌లోని సాయి బాబా మందిరంలో గురువారం బాబాకి అభిషేకం పూజలు చేశారు. డివిజన్‌లోని పలు కాలనీలకు చెందిన వందలాది మందిభక్తులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం హాజరైన భక్తులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో దాతల వితరణ ద్వారా అన్నదానం చేశారు.

వర్గీకరణకు వ్యతిరేకంగా ఉద్యమించాలి

తిరుమలాయపాలెం: షెడ్యూల్ కులాల మధ్య చిచ్చుపెట్టే ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా మాలలంతా ఐక్యంగా ఉద్యమించాలని మాల మహానాడు రాష్ట్ర నాయకులు గుంటేటి వీరభద్రం అన్నారు. గురువారం మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో మాల మహానాడు మండల హడా హాక్ కమిటీ కన్వీనర్‌గా పపుల ప్రసాద్ కో కన్వీనర్స్ గా పప్పుల తిరపయ్య గుంటేటి పిచ్చయ్య బొల్లె ద్దు మధు, పల్లి మధు గుంటేటి ప్రభాకర్ మెట్టు రాజు నూక తొట్టి సాల్మన్ తో పాటు 20 మందిని కోకన్వీనర్లతో కమిటీని ఎన్నుకున్నారు. మెట్టు వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షుడు కరాటే వేణు, గౌరవ సలహాదారులు ఇజ్రాయలు, విజయకుమార్, నీరుడు లాజర్, అశోక్, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

కలెక్టర్‌ను కలిసిన మేయర్, కమిషనర్


కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న మేయర్ నీరజ


మొక్కఅందజేస్తున్న కమిషనర్ అభిషేక్ అగస్త్య

ఖమ్మంమయూరిసెంటర్: జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్‌ను నగర మేయర్ పునుకొల్లు నీరజ, కేఎంసీ నూతన కమిషనర్ అభిషేక్ అగస్త్య గురువారం వేర్వేరుగా కలిశారు. ఈ మేరకు క్యాంపు కార్యాలయంలో ఆయన్ను కలిసి బాధ్యతలు తీసుకోవడంపై పుష్పగుచ్ఛం, మొక్క అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

కొనసాగిన న్యాయవాదుల దీక్ష


మాట్లాడుతున్న పోటు ప్రసాద్

ఖమ్మంలీగల్: నల్ల చట్టాలను రద్దు చేయాలని న్యాయవాదులు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు రెండో రోజుకు చేరాయి. గురువారం ఏడునూతల శ్రీనివాస రావు, ఎండీ. తౌఫిక్ హమ్మద్, జె. హేమంత్ కుమార్, ఆర్.పావెల్, శరత్ బాబు రిలే దీక్షల్లో కూర్చున్నారు. వీరికి సీపీఎం జిల్లా సెక్రటరీ నున్నా నాగేశ్వరరావు, ఎం సుబ్బారావు, సీపీఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, న్యూ డెమోక్రసి నాయకులు, పి.పట్టాభి, ఐయితం రవీంద్ర, ఉమామహేశ్వర్ రావు, మీసాల వెంకటేశ్వర్లు, చింత నిప్పు వెంకట్, కొల్లి సత్యనారాయణ, తన్నీరు పాపయ్య, కళ్యాణి, వివిధ లీగల్ సెల్ న్యాయవాదులు, సీనియర్, జూనియర్, మహిళా న్యాయవాదులు పాల్గొని సంఘీభావం తెలిపారు.

ఉపాధ్యాయ పక్షపాతి సీఎం


పుష్పాభిషేకం నిర్వహిస్తున్న నాయకులు

ఖమ్మం సహకారనగర్: రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉపాధ్యాయుల పక్షపాతి అని పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మట్టా శ్రీనివాసరావు, కొమ్మినేని అనిల్‌కుమార్‌లు అన్నారు. గురువారం నగరంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద ఎన్టీఆర్ సర్కిల్ వద్ద సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పుష్పాభిషేకం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... దశాబ్దకాలం పండిట్, పీఈటీల అప్‌గ్రేడేషన్ కోసం ఎదురుచూస్తుండగా ఉపాధ్యాయులకు బదిలీలు, పదోన్నతులు కల్పించటం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సుధాకర్‌రెడ్డి, నాయకులు జావెద్, చావా శ్రీదేవి, ముత్తినేని సురేష్, సామినేని వెంకట్రావు, దశరథ తదితరులు పాల్గొన్నారు.

అమెజాన్‌లో ఉద్యోగానికి ఎంపిక


ఐశ్వర్యను అభినందిస్తున్న కళాశాల యాజమాన్యం

ఖమ్మంరూరల్: మండలంలోని పొన్నేకల్‌లోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన బీటెక్ విద్యార్థిని పి. ఐశ్వర్య అమెజాన్ వెబ్ సర్వీసెస్‌కు రూ.26లక్షల వార్షిక ప్యాకేజీతో ఉద్యోగానికి ఎంపికైనట్టు కళాశాల డైరెక్టర్ సాయిగీతిక తెలిపారు. ఈ సందర్భంగా కళాశాలలో గురువారం ఐశ్వర్యను అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సీఈఓ శ్రీనివాస్, ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ ఆఫీసర్ డాక్టర్ రాజేష్, విభాగాల అధిపతులు డాక్టర్ సుదర్శన్, డాక్టర్ హరిప్రసాద్, కృష్ణప్రసాద్, జ్యోతి, శ్రీకుమార్, పద్మ, భావన పాల్గొన్నారు.

108లో ప్రసవం.. తల్లీబిడ్డ క్షేమం


చిన్నారి, అనూషతో 108 సిబ్బంది

తిరుమలాయపాలెం : మండలంలోని రఘునాథపాలెం గ్రామానికి చెందిన అనూష అనే గర్భిణి గురువారం ఉదయం పురిటి నొప్పులతో బాధ పడుతుండగా కుటుంబసభ్యులు తిరుమలాయపాలెం 108 అంబులెన్స్‌కు సమాచారం అందించారు. వాహనం గ్రామానికి చేరుకుని అనూషను ఖమ్మం ఆస్పత్రికి తరలిస్తుండగానే.. ఆమెకు నొప్పులు ఎక్కువయ్యాయి. దీంతో 108 సిబ్బంది వాహనాన్ని పక్కకు నిలపగా.. అనూష అందులోనే ఆడపిల్లకు జన్మనిచ్చింది. తల్లీ బిడ్డ క్షేమంగా ఉన్నారని, ఆ తర్వాత సుబ్లేడు పీహెచ్‌సీకి తరలించామని ఈఎంటీ కృష్ణయ్య, పైలట్ సక్రు తెలిపారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ఖమ్మంవ్యవసాయం: నగరంలోని 33/11 కేవీ ప్రకాష్‌నగర్ సబ్‌స్టేషన్ గాంధీచౌక్ 11 కేవీ ఫీడర్ పరిధిలో విద్యుత్ లైన్లకు ఆటంకంగా ఉన్న చెట్ల కొమ్మల తొలగింపు పనుల కారణంగా శుక్రవారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని టౌన్–1 సెక్షన్ ఏఈ మౌలిక గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు ప్రకాష్‌నగర్, ఎఫ్‌సీఐ గోదాం లైన్, పోలీస్ కమిషనరేట్ ఎదురుగా సుందరయ్యనగర్, బోస్‌బొమ్మ సెంటర్, జమలాపురం కేశవరావు పార్కు తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని పేర్కొన్నారు.

ఖమ్మంఅర్బన్: ఖమ్మం అర్బన్ విద్యుత్ సెక్షన్ పరిధిలోని 11 కేవీ వీవీపాలెం ఫీడర్‌లైన్ మరమ్మతుల దృష్ట్యా శుక్రవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ అశోక్ తెలిపారు. ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 వరకు జీఆర్ఆర్ శ్రీనివాసమ్, పుట్టకోట రోడ్డు ఏరియాలో అంతరాయం ఉంటుందని తెలిపారు.

ఎస్సై ఆత్మహత్యాయత్నానికి కారకులపై చర్య తీసుకోవాలి

ఖమ్మం మామిళ్లగూడెం: అశ్వారావుపేట ఎస్సై రాముల శ్రీనివాస్ ఆత్మహత్యయత్నానికి కారకుడైన సీఐని వెంటనే సస్పెండ్ చేసి, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని బీఆర్ అంబెడ్కర్ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు లింగాల రవికుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం సంఘ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశంలో టి.భాస్కర్, గంగాధర్, రాములు, చిన్నప్ప, రామారావు తదితరులు పాల్గొన్నారు.

వివేకానందుడి జీవితం నేటితరానికి ఆదర్శం

నేలకొండపల్లి: స్వామి వివేకానందుడి జీవితం నేటి తరానికి ఆదర్శమని బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి పాగర్తి సుధాకర్ అన్నారు. మండల కేంద్రంలో గురువారం వివేకానంద వర్ధంతి సమావేశంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నాయకులు సయ్యద్ మోహినుద్దీన్, గోపి, మూడు రమేష్, కల్యాణం నాగేశ్వరరావు, జడ కోటేశ్వరరావు, వేణు పాల్గొన్నారు.

విద్యాసంస్థల బంద్ విజయవంతం

నీట్ పరీక్ష పేపర్ల లీకేజీపై నిరసన వ్యక్తం చేస్తూ విద్యార్థి, యువజన సంఘాల ఆధ్వర్యంలో గురువారం చేపట్టిన విద్యాసంస్థల బంద్ విజయవంతమైంది. ఈ సందర్భంగా ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థలను బంద్ చేయించారు. నీట్ లీకేజీపై సమగ్ర విచారాణ చేపట్టాలని నాయకులు డిమాండ్ చేశారు.

– సాక్షి నెట్‌వర్క్


ఖమ్మంరూరల్: ప్రధానోపాధ్యాయురాలికి వినతిపత్రం ఇస్తున్న ఏఐవైఎఫ్ నాయకులు



నేలకొండపల్లి: బంద్ చేపడుతున్న నాయకులు


రఘునాథపాలెంలో..


తిరుమలాయపాలెంలో..